వ్యాధుల నుంచి రక్షణకు 'ఫ్రైడే డ్రైడే'



కాలనీ మహిళలతో మాట్లాడుతున్న మేయర్

బోడుప్పల్ : సీజనల్‌గా వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ 14వ డివిజన్ శ్రీసాయినగర్, 25వ డివిజన్ ఇందిరానగర్‌లో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దోమల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయన్నారు. ఎవరింట్లో వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు కృషి చేయాలన్నారు. కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు కుంభం కిరణ్‌కుమార్‌రెడ్డి జక్క పద్మ జయరాములు, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ఆల్వాల్: ఆల్వాల్ సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్లలో ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తిచేస్తామని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ అన్నారు. శుక్రవారం సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారం, ఆల్వాల్, వెంకటాపురం డివిజన్లలో ఉప కమిషనర్ శ్రీనివాసరెడ్డితో కలిసి పర్యటించారు. ఇటీవల సర్కిల్ అధికారులు ప్రతిపాదించిన అభివృద్ధి పనులు చేపట్టే ప్రాంతాలను పరిశీలించారు. వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీసీకి సూచించారు. ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ చౌహాన్

వినియోగదారుల సమస్యలు పరిష్కరిస్తాం



వినియోగదారుల సమస్యలపై మాట్లాడుతున్న అధికారులు

బోడుప్పల్ : విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరతిగతిన పరిష్కరిస్తామని ఎస్ఈ బ్రహ్మం, డీఈ సత్తమ్మ అన్నారు. బోడుప్పల్ 15వ డివిజన్ పరిధిలోని మహాలక్ష్మికాలనీలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అడుగులు వేస్తున్నామన్నారు. ఏడీఈ బాలకృష్ణ, కార్పొరేటర్ కొత్త దుర్గమ్మగౌడ్ ఏఈలు వినయ్‌కుమార్ రెడ్డి, మైలారం స్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

మల్లాపూర్ : నాచారం డివిజన్‌లోని పలు అభివృద్ధి పనులపై కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ఇన్‌చార్జి ఏఈ ప్రవంతితో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా నాచారం ఓల్డ్ విలేజ్‌లో అభివృద్ధి పనుల కోసం మంజూరైనా నిధులతో త్వరిగతిన పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. నాచారం రైతుబజార్‌లో ప్రతిపాదించిన మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌కు స్థలంలో భూ పరీక్షలు చేయించాలని ఏఈని కోరారు. నాలా మరమ్మతు పనుల్లో జాప్యం లేకుండా పనులు ప్రారంభించాలని ఆదేశించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్, సాయిజెన్‌శేఖర్ తదితరులున్నారు.



కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్, ఏఈ



విద్యార్థులతో డైరెక్టర్ జాన్ కల్లరికల్, ప్రిన్సిపాల్ జయంతిరెడ్డి

ఘనంగా 'ఇన్వేస్టీచర్స్ డే'

ఉప్పల్: ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో 'ఇన్వేస్టీచర్స్ డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ జాన్ కల్లరికల్, ప్రిన్సిపాల్ జయంతిరెడ్డిలు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రావీణ్యాన్ని సంపాదించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యార్థి కౌన్సిల్‌ను అభినందిస్తూ.. విధులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.

అభినందన

కుషాయిగూడ: ఎస్సీ వర్గీకరణ సమర్థనీయమని రిజర్వేషన్ల అమలు రాష్ట్ర ప్రభుత్వాలకే ఉందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో శామీర్‌పేట్–హెచ్‌బీ కాలనీకి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షురాలు ఎస్.భాగ్యమ్మ, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం జ్యోతి శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, గౌరవ అధ్యక్షుడు సందెపల్లి వెంకటయ్యమాదిగలను కలిసి అభినందించారు. సమిష్టి పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని పేర్కొన్నారు.

స్వచ్ఛదనం.. పచ్చదనం!

- గ్రామాలు, పట్టణాల్లో ప్రచార కార్యక్రమాల నిర్వహణకు సన్నద్ధం
- మార్గదర్శకాలను జారీ చేసిన ప్రభుత్వం



సాక్షి, సిటీబ్యూరో: గ్రామాలు, పట్టణాల్లో ఈ నెల 5 (సోమవారం) నుంచి 9 వరకు 'స్వచ్ఛదనం – పచ్చదనం' పేరిట అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా మొక్కల పెంపకం, పారిశుద్ధ్యం చేపట్టాలని ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలోనే మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని జీహెచ్‌ఎంసీ పరిధిలోని మున్సిపల్ సర్కిళ్లు, 13 పురపాలక సంఘాలు ,61 గ్రామ పంచాయతీల్లో ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో.. వివిధ శాఖల సమన్వయంతో' స్వచ్ఛదనం–పచ్చదనం' విజయవంతంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

రోడ్లపై గుంతలు పూడ్చివేయాలి...

స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 5 రోజుల పాటు పారిశుద్ధ్య కార్మికులు రహదారులు, మురుగు కాలువలను శుభ్రం చేయాలి. పిచ్చి మొక్కలు తొలగించి రోడ్లపై గుంతలను పూడ్చివేయాలి. మురుగుదొడ్లను వినియోగించేలా ప్రోత్సహించాలి. ఇళ్లలో నుంచి వచ్చే మురుగు నిల్వ ఉండకుండా అవగాహన కల్పించాలి. నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ వేయించాలి. డ్రైడే పాటించడం, రక్షిత తాగునీటి ట్యాంకులు, మినీట్యాంకులు, పశువుల తొట్లను శుభ్రం చేయడం, లీకేజీలను అరికట్టడం, దోమల నివారణకు మందు పిచికారీ చేయించటం వంటి పనులు చేపట్టాల్సి ఉంటుంది. ఎండిన మొక్కలు తొలగించి కొత్త మొక్కలు నాటాలి.

5న (మొదటి రోజు) గ్రామాలు, పట్టణాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా సంఘాలు, యువతతో అవగాహన ర్యాలీలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇళ్లలోని చెత్తను సేకరించి కంపోస్టు ఎరువులు తయారు చేయాలి. పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, సీజనల్ వ్యాధులపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రదేశాలను శుభ్రం చేయాలి. చెత్త సేకరణ వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టం అమర్చాలి. మరుగుదొడ్లు లేని వారికి వాటిని మంజూరు చేయించాల్సి ఉంటుంది.

6న (రెండోరోజు) తాగునీటి వనరులను శుభ్రం చేయడం, ప్రతిరోజూ క్లోరినేషన్ నిర్వహించేలా చైతన్య పరచటంతో పాటు క్లోరినేషన్ కిట్లను అందుబాటులో ఉంచాలి. ఇంకుడు గుంతలు లేని ఇళ్ల వద్ద వాటిని నిర్మించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలి. తాగునీటి చెరువులు, కుంటలు కలుషితం కాకుండా స్థానికులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది.

7న (మూడో రోజు) మురుగు కాల్వల్లో పూడిక తొలగించాలి. వర్షం, మురుగునీరు నిలవకుండా డ్రైనేజీల్లోకి మళ్లించాలి. ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. స్థానిక రోడ్లపై గుంతలను మట్టితో పూడ్చాలి. తాగునీటి చేతిపంపులు, డ్రైనేజీల్లో మురుగునీరు నిలవకుండా చూసుకోవాలి.

8న (నాలుగో రోజు) వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధులు, డెంగీ, మలేరియా వంటి వాటిపై అవగాహన కల్పించాలి. గ్రామాల్లో జ్వర సర్వే నిర్వహించాలి. ప్రజలు తరచూ జ్వరం బారిన పడుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వినియోగించాలి. వీధి కుక్కల సంఖ్య తేల్చి గ్రామ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్ల సమన్వయంతో వాటిని ఏబీసీ కేంద్రాలకు తరలించాలి.

9న (ఐదో రోజు) శుక్రవారాలను డ్రైడేలుగా పాటించటంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. శిథిలావస్థకు చేరిన భవనాలను తొలగించాలి. రోడ్ల పక్కన ఎండిపోయిన చెట్లను తీసివేసి, కొత్త మొక్కలను నాటాలి.

ఎప్పటికప్పుడు సరైన నివేదిక..

ఈ కార్యక్రమాలపై కలెక్టర్ ఏరోజు కారోజు సమీక్షిస్తూ.. నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా అధికారులను అప్రమత్తం చేయాలి. పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్త, మరో ముగ్గురు అధికారులతో కూడిన బృందం గ్రామస్థాయిలో కార్యక్రమాల అమలుకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. గ్రామాల్లో జరుగుతున్న పనులకు సంబంధించిన నివేదికను పంచాయతీ ప్రత్యేకాధికారి, జిల్లా అధికారులకు పంపించాలి. పట్టణ స్థాయిలో చేపట్టే కార్యక్రమాల నివేదికలను కలెక్టర్‌కు ప్రత్యేకాధికారి, వార్డు అధికారులు సమర్పించాల్సి ఉంటుంది.

జాతీయ పతాక రూపకర్తకు ఘన నివాళి



పింగళి వెంకయ్య కుటుంబసభ్యులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్

రామంతాపూర్ : భారత త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఆయన మనువడు జీవీఎస్ నరసింహారావు దంపతులను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ దంపతులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రభాకర్ మాట్లాడుతూ.. రెపరెపలాడుతున్న జాతీయపతాకాన్ని రూపొందించిన ఆ మహానీయుడు దేశానికి చేసిన సేవలు ప్రజల గుండెల్లో నిలిచే ఉంటాయన్నారు.

తల్లి, కుమారుడి అదృశ్యం



కుమారుడితో అంజలి

ఆల్వాల్: తల్లి, కుమారుడు అదృశ్యమైన ఘటన నేరెడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రబాబు నాయుడునగర్‌లో కేతావత్ శివ, భార్య అంజలి(20) కుమారుడు కార్తీక్(3)తో కలిసి నివాసం ఉంటోంది. కాగా గతనెల 26న కుమారుడిని ఇంటి నుంచి బయటకు తీసుకెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ట్యాంకర్ ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



మల్లాపూర్ : గుర్తు తెలియని వ్యక్తిని ట్యాంకర్ ఢీ కొట్టిన ఘటన నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హబ్సిగూడ చౌరస్తా సిగ్నల్ వద్ద శుక్రవారం తెల్లవారు జామున 35 ఏళ్లున్న వ్యక్తి రోడ్డు దాటుతుండగా.. ట్యాంకర్ ఢీకొట్టగా.. అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు, వివరాలు తెలిసిన వారు నాచారం పోలీసులకు సమాచారమివ్వాలని ఇన్‌స్పెక్టర్ రుద్వీర్‌కుమార్ తెలిపారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలకు 8712662147.

ప్రజా క్లినిక్ సీజ్

రామంతాపూర్ : రామంతాపూర్ ఇందిరానగర్‌లోని ప్రజా క్లినిక్‌కు చెందిన ఎల్. అశోక్‌పై వచ్చిన ఆరోపణలతో మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుల మేరకు శుక్రవారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సీజ్ చేశారు. గత 8 ఏళ్లుగా డాక్టర్ ఎల్ల అశోక్ నడుపుతున్నారని, ఆయన బీహెచ్‌ఎంఎస్ డిగ్రీ కలిగి ఉండి ప్రభుత్వం బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్‌లో నమోదు చేసుకోలేదని ఆరోపించారు. అధికంగా మందులు రాసి రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఓ విభాగంలో వైద్య విద్యను అభ్యసించి మరొక విభాగంలో వైద్యం చేయడం నేరమని వైద్యాధికారులు స్పష్టం చేశారు. త్వరలోనే తనిఖీలు నిర్వహించి ఇలాంటి వాటిని మరిన్ని సీజ్ చేస్తామన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

మౌలాలి : వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబేడ్కర్‌నగర్‌లో జరుగుతున్న నూతన సీసీ రోడ్డు పనులను శుక్రవారం వినాయక్‌నగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ఏఈ సత్యలక్ష్మితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. కాలనీవాసులు శ్రీధర్, శ్రీధర్‌బాబు, మహేశ్వరి, ఓంప్రకాష్, సాయి సురేష్ పాల్గొన్నారు.

నియామకం



అల్వాల్: తాహసీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా అల్వాల్ మండల తాహసీల్దార్ ఎస్.రాములు ఎంపికయ్యారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో తాహసీల్దారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

దోమల నివారణపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది

కాప్రా : వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని దోమలు వ్యాప్తి చెందకుండా యాంటి లార్వా డ్రైవ్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 'ఫ్రై డే డ్రై డే' కార్యక్రమంలో భాగంగా కాప్రా సర్కిల్ కార్యాలయంలో వివిధ కాలేజీల విద్యార్థులకు దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఇళ్లల్లో నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రత పాటించేలా ఎగ్జిబిషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఏఎంహెచ్ఓ వెంకటరమణ, డీపీఓ దామోదర్‌రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, ఎంటమాలజీ సూపర్‌వైజర్లు కనకయ్య, పరమేష్, నరేందర్‌రెడ్డి, నరసింహాగౌడ్, ఈఎఫ్ఏ అనిల్, కాప్రా జెడ్పీ స్కూల్, మెగా జూనియర్ కాలేజీ, సాయిసుదీర్ డిగ్రీ కాలేజీ, కాల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడి మృతి



కుర్వ రాములు (ఫైల్)

ఉప్పల్: రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు చికిత్స పొందుతూ ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు తెలిపిన వివరాల కల్యాణపురి, రాఘవేంద్ర దిన కుర్వ రాములు(80) స్వగ్రామం గద్వాల్ జిల్లాకు లో గురువారం సాయంత్రం ఉప్పల్ చౌరస్తా వద్ద రోడ్డు తీవ్రంగా గాయపడిన మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ప్రకారం.. ఉప్పల్, మఠం ప్రాంతానికి చెందిన సొంత పనిమీద వెళ్లి తిరుగు ప్రయాణం ఉప్పల్‌కు చేరుకున్నాడు. దాటుతుండగా.. చెంగిచర్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో కాలు పూర్తిగా దెబ్బతింది. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యమ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

సుప్రీంకోర్టు తీర్పుతో సంబరాల వెల్లువ

మల్లాపూర్: ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టులో ఏడుగురి జడ్జిలతో కూడిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాన్ని ఇస్తూ.. తీర్పు వెలువరించడంపై శుక్రవారం పలువురు నేతలు హర్షం వ్యక్తం చేస్తూ.. మల్లాపూర్‌లో సంబరాలు చేసుకున్నారు. అనంతరం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపంలో బాబు జగ్జీవన్‌రాం, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లుగా జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాట ఫలితమని కొనియాడారు. వై.మల్లేష్, కృష్ణ, ప్రకాష్, శ్రీనివాస్, బాలరాజ్, మనోహర్, రాజేష్, బ్రహ్మం తదితరులున్నారు.

కుషాయిగూడలో..

కుషాయిగూడ: ఎస్సీ వర్గీకరణ సమర్థనీయమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం హెచ్‌బీకాలనీలో సంబరాలు నిర్వహించుకున్నారు. బీజేపీ మేడ్చల్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు జంగ బాలరాజు ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో బీజేపీ నేతలు, ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు. 30 ఏళ్ల మందకృష్ణ మాదిగ పోరాటాన్ని గుర్తిస్తూ.. ప్రధాని మోదీ అందించిన ఆశీస్సులు తోడై నేడు వర్గీకరణ సాధ్యమైందంటూ.. అభిప్రాయపడ్డారు. అనంతరం మందకృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ నేత అంజయ్య, బీజేపీ నేతలు ఎనుముల మహేష్‌కుమార్, మునుగంటి రామ్‌ప్రదీప్, రాజేశ్వర్, సందీప్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, నవీన్‌గౌడ్, యాకుబ్, పరమేశ్వర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి, మాదిగ జర్నలిస్టు ఫోరం జాతీయ ఇన్‌చార్జి లక్ష్మణ్ మాదిగ అన్నారు. శుక్రవారం ఆనంద్‌బాగ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. వినాయకనగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్ మాదిగ, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వినయ్, మనోహర్, జాన్, నరేష్, రమేష్, ప్రభాకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో..

మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే..

కాప్రా: మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని కాప్రా డివిజన్ ఆది జాంబవ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా శుక్రవారం కాప్రా డివిజన్ గాంధీనగర్‌లో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 30 ఏళ్ల కల నెరవేరిందని, ఏబీసీడీ వర్గీకరణ సాధ్యం వెనుక ఎంతో మంది త్యాగం ఉందన్నారు. ఇంద్రయ్య, కిష్టయ్య, బాలయ్య, డప్పు బాబు, బిక్షపతి, నర్సింగరావు, బండిమోహన్, రాజేష్, బాను, శివ, చిన్నారావు, జశ్వంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో...



అంబేడ్కర్ విగ్రహం వద్ద ..

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కుషాయిగూడ: చర్లపల్లి సబ్‌స్టేషన్–1 పరిధిలో మరమ్మత్తుల కారణంగా శనివారం పలు ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ రవీందర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జీఎస్‌ఎన్‌యూఆర్‌ఎం ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, పెద్ద చర్లపల్లి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 1.30 గంటల వరకు, బీఎన్‌రెడ్డినగర్ ఫీడర్ పరిధిలో 1.30 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

చర్లపల్లి సబ్‌స్టేషన్–2 పరిధిలో..

నాగారం ఫీడర్ పరిధిలోని రెడ్డికాలనీ, చక్రిపురం, కట్టింగ్‌కాలనీ, టీచర్స్‌కాలనీ, మారుతీనగర్, మధురానగర్, ద్వారకపురికాలనీల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఏఎస్‌రావునగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

ఎంజేకాలనీ ఫీడర్ పరిధిలోని గాయత్రీనగర్ రోడ్ నెంబర్లు 5,6,7,8,9,, ఎంజే కాలనీ రోడ్డు నెంబర్లు 1,2,3,4,5,6లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, జీకే నగర్ ఫీడర్ పరిధిలోని హెచ్‌ఐజీ, ఆఫీసర్స్ కాలనీ, జీ బ్లాక్, అంకురా ఆసుపత్రి, గోకుల్‌నగర్, పార్వతీనగర్ కాలనీల్లో ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల వరకు ఏఎస్‌రావునగర్ ఫీడర్ పరిధిలోని ఎంఐజీ, ఎల్‌ఐజీ, హెచ్‌ఐజీల్లో 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో కోత విధిస్తున్నామన్నారు.

బోడుప్పల్: మల్లిఖార్జుననగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మల్లాపూర్: 33/11 కేవీ మల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుంచి 11.30 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు తెలిపారు. మల్లాపూర్ 11 కేవీ మల్లాపూర్ నోమా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం గంటల వరకు విద్యుత్ సరాఫరాను నిలిపేస్తున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్ పరిధిలో..

మల్కాజిగిరి: 11 కేవీ శివపురికాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు శివపురికాలనీ, ఆనంద్‌బాగ్ వెస్ట్, 11 కేవీ సంతోషిమానగర్ ఓల్డ్ సఫిల్‌గూడ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సంతోషిమానగర్, వినాయకనగర్, ఓల్డ్ సఫిల్‌గూడ ప్రాంతాలు, 11 కేవీ ఎస్‌ఎండీసీ కాలనీ ఫీడర్ పరిధిలో 11 కేవీ ఆర్‌కేనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినాయకనగర్ సబ్‌స్టేషన్ 11 కేవీ ఓల్డ్ సఫిల్‌గూడ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సుమన్ క్రిస్టినా ప్రకటించారు.

మేడిపల్లి: 11కేవీ మైవిల్లాస్ ఫీడర్ , 11కేవీ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

- 11కేవీ కెనరానగర్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం ఉదయం 12.30 నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు విద్యుత్ అధికారులు పేర్కొన్నారు.
- 11కేవీ పెద్దమ్మగుడి ఫీడర్‌లో శనివారం మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.
- మేడిపల్లి 11కేవీ పీఅండ్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11.30 గంటల నుంచి 12.00 గంటల వరకు, 11కేవీ చెంగిచెర్ల పీఅండ్‌టీ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాప్రా : సైనిక్‌పురి సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ప్రకటించారు. శాలివాహన ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు శాలివాహన, ఎల్లారెడ్డిగూడ, కృష్ణానగర్, కాప్రాలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. సైనిక్‌పురి ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల వరకు సైనిక్‌పురి, విజయపురికాలనీ, సాధనవిహార్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 12.30 గంటల వరకు, సాధనవిహార్, సంఘమిత్ర కాలనీ, శ్రీరాంనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 12.30 గంటల వరకు శ్రీరాంనగర్, గాంధీనగర్, విజయ పబ్లిక్ స్కూల్, ఎల్లారెడ్డిగూడ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు వినాయక్‌నగర్ ఫేజ్- 1, ఫేజ్- 2, సింధూకాలనీ, హనుమాన్‌నగర్‌లో విద్యుత్ సరఫరాలో కోత విధిస్తున్నామన్నారు.